# Fab 14



.

# NEWS CLIPPPINGS

తెలంగాణ
Telangana



## అప్పుడు స్టూడెంట్స్.. ఇప్పుడు లెక్చరర్స్.. ఏకంగా..!

Published on: Sep 6, 2022, 2:41 PM IST



పాఠాలు నేర్చుకున్న చోటే అధ్యాపకులుగా పని చేయడం గొప్ప అనుభూతి. తాము ఆడిపాడి చదువుకున్న కళాశాలలో నాటి మధురస్మృతులను గుర్తుచేసుకుంటూ విద్యను బోధిస్తున్నారు. అలా ఒకరు కాదు, ఇద్దరు కాదు ఏకంగా 14 మంది చదువుకున్న చోటే అధ్యాపకులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. చదువుకే పరిమితం కాకుండా ఎన్ఎస్ఎస్, హరితహారం, కెరీర్ గైడెన్స్ వంటి అదనపు బాధ్యతలతో కరీంనగర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో సేవలందిస్తున్నారు.

కరీంనగర్ ప్రభుత్వం డిగ్రీ, పీజీ కళాశాలలో కాకతాళీయంగా పూర్వవిద్యార్థులే అధ్యాపకులుగా 14 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. నాడు తమను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన గురువుల స్ఫూర్తితో విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పుతున్నారు. గతంలో అరకొర వసతులుండగా.. ప్రస్తుతం మౌలిక సదుపాయాలు మెరుగుపడ్డాయని అధ్యాపకులు చెబుతున్నారు. 2008లో ఏడుగురు బదిలీపై రాగా.. ఆ తర్వాత మరో ఏడుగురు రావడంతో 14 మందికి చేరుకుంది. 1987-2002 మధ్య వారంతా వివిధ బ్యాచ్‌లలో ఇక్కడ డిగ్రీలు చేశారు. చదువుకున్న చోటే విద్యాబుద్ధులు నేర్పడం.. గర్వకారణంగా ఉందని చెబుతున్నారు.

.



Education News Telangana

# Memorable reunion of alumni at GDC women Karimnagar

September 18, 2022 hindudayashankar 0 Comments alumni, GDC women, meet, memories

Recent posts

Peanut Butter & Jelly special desserts for the week at Magnolia Bakery India

Nigama engineering college conducts an orientation programme for MBA students

Cong leader launches a scathing attack against Mayor for failing to provide basic amenities to citizens of Karimnagar

PRTU urges govt to take up transfers and promotions of teachers

Special revision classes for SSC students from Nov 28

Muslim students organisation donates food to the patients at govt hospital

West Bengal cooperative team all praise Karimnagar DCCB for emerging as a role model

49th national JNNSMEE begins in Assam state

Forest range officer killed in tribals attack

Migrant Rights Activist petition ILO representatives

.



చదువుకున్న బడిలోనో, కళాశాల్లోనో పాఠాలు బోధిస్తే.. జీవితానికి మార్గం చూపిన చోటే తర్వాతి తరాల్ని తీర్చిదిద్దితే... అలాంటి అవకాశం రావడం నిజంగా అపురూపం కదూ. ఏదో ఒక కాలేజీలో ఒకరిద్దరు ఇలా ఉండటం సహజమే. కానీ కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో అధ్యాపకులుగా పని చేస్తున్న వారిలో 14 మంది పూర్వ విద్యార్థులేనంటే నమ్మగలరా..! గురువుల దినోత్సవం సందర్భంగా వసుంధరతో వారి జ్ఞాపకాలను పంచుకున్నారు...

# అక్కడే విద్యార్థులు.. ఆచార్యులు!

ఉపాధ్యాయ దినోత్సవం ప్రత్యేకం

ఎస్.సంగీతరాణి, బి.రజనీదేవి.. ఆ కాలేజీలో బ్యాచ్‌మేట్స్, డి.సుజాత, ఆర్.జ్యోతిర్మయిలది మరో బ్యాచ్.. ఇప్పుడు అదే కాలేజీలో వీళ్లు ఆచార్యులూ, సహాయ ఆచార్యులూ. వీళ్లే కాదు కె.సునీత, ఆర్.సునీత, తహేరా తాజీన్, సీహెచ్.శోభారాణి, ఎస్.ఉదయశ్రీ, ఎం.శకుంతల, జె.స్వప్న, నజియా రహ్మాన్, జబీన్ సుల్తానా, వరుణి.. వీళ్లు కూడా అదే కాలేజీలో ఒకప్పుడు సీనియర్స్, జూనియర్స్. ఈ పద్నాలుగు మంది ఇప్పుడు అక్కడ పాఠాలు బోధిస్తున్నారు. వీరిలో తొమ్మిది మంది రెగ్యులర్ ఉద్యోగులూ, మిగతా వాళ్లు ఒప్పంద ఉద్యోగులూనూ. ఒక్క వృక్షశాస్త్రంలోనే వీళ్లలో అయిదుగురున్నారు.

'మేం చదువుకునే రోజుల్లో ఇక్కడ అరకొర సదుపాయాలుండేవి. అయినా జీవితంలో పైకి రావాలనే తపన బాగా ఉండేది. మాకు చదువులు నేర్పిన శకుంతల, షిరాజ్, హేమలత, నాంపల్లి మధుబాబు, ఖురేషి, బాబురావు, సత్యనారాయణ, బియాబాన్.. ఒక్క క్లాస్ కూడా మిస్ కాకుండా బోధించారు. వారి అంకితభావం మమ్మల్ని ఆలోచింపజేసేది. బోధన వృత్తిలోకి రావడానికి వారే మాకు స్ఫూర్తి' అని గుర్తు చేసుకున్నారీ చదువులమ్మలు. 1987-2002 మధ్య వివిధ బ్యాచ్‌లలో ఇక్కడ డిగ్రీలు చేశారు వీళ్లు. అప్పటితో పోల్చితే ఇప్పుడు పరిస్థితులూ, సౌకర్యాలూ ఎంతో మెరుగయ్యాయనేది వీరి మాట. 'రవాణా వసతులు పెరిగాయి. ఆధునిక భవనాలు వచ్చాయి. ఆర్ట్స్, కామర్స్, సైన్స్‌కు ప్రత్యేక బ్లాకులున్నాయి. కంప్యూటర్ ల్యాబ్‌తో సహా ఊహించని అభివృద్ధి జరిగింది. అప్పటికీ ఇప్పటికీ మారనిదంటే... మొక్కలు, చెట్లతో ఆహ్లాదకరమైన క్యాంపస్. గురు-శిష్యుల మధ్య అనుబంధం' అని గతాన్ని నేటితో పోల్చి చెబుతారు. విద్యార్థులుగా ఆ రోజుల్లో కొంచెం బిడియం, భయంతో ప్రాంగణంలో తిరిగే వాళ్లమనీ, ఇష్టమైన అధ్యాపకులతో తప్ప మిగతా వారితో మాట్లాడేవాళ్లం కాదనీ అంటారు. ఈతరం మాత్రం అన్నింటా చురుగ్గా ఉంటారనీ.. చదవాలీ, సాధించాలనే పట్టుదల వారిలో ఎక్కువగా కనిపిస్తోందనీ చెబుతారు. క్రమశిక్షణ విషయంలో తమ విద్యార్థుల్లో తాము కనిపిస్తున్నామంటారు. సబ్జెక్టుల బోధనతో పాటు ఎన్ఎస్ఎస్, మహిళా సాధికారత, టాస్క్, ఎకో క్లబ్, హెల్త్ క్లబ్, పరీక్షల విభాగం వంటి బాధ్యతలూ నిర్వహిస్తున్నారు వీళ్లు.

## వాళ్లంతా స్వీట్ 14

2008కు ముందు ఏడుగురు, తర్వాత బదిలీల్లో ఏడుగురు కళాశాలకు వచ్చారు. వీరంతా అన్యోన్యంగా ఉండటంతో వీళ్లని 'స్వీట్ 14' అని పిలుస్తాం. ఇంతమంది పూర్వ విద్యార్థులు అధ్యాపకులుగా ఉండటం మా విద్యార్థులకు ఆదర్శం. బోధనతో పాటు ఇతర అంశాల్లోనూ చురుగ్గా భాగస్వాములు అవుతూ వీళ్లంతా కళాశాల ప్రగతిలో యథాశక్తి పాలుపంచుకుంటున్నారు.

**- డా. టి.శ్రీలక్ష్మి**, ప్రిన్సిపల్

## ఎలా మర్చిపోగలం...

ప్రయోగశాలలో తన ఆరాధ్య అధ్యాపకురాలు.. శకుంతల మేడమ్ కుర్చీలో ఇప్పుడు తాను కూర్చోవడం అదృష్టమంటారు వృక్షశాస్త్ర ఆచార్యులు డి.సుజాత. విద్యార్థి సంఘం నాయకురాలిగా పని చేయడం ఎన్నో మధుర జ్ఞాపకాలను మిగిల్చిందనీ, విద్యార్థినుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతోపాటు క్రీడల్లో ఆల్ రౌండర్‌గా తనకు ప్రత్యేక గుర్తింపు ఉండేదంటారు జంతుశాస్త్రం ప్రొఫెసర్ సంగీత రాణి. మా విద్యార్థినులు ఇప్పుడు మమ్మల్ని స్ఫూర్తిగా తీసుకుంటున్నారని సంతోష పడుతున్నారు. బోధనపై ఆసక్తి గలవారు ఇక్కడే పనిచేసే అవకాశం రావాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ 14 మందిలో ఎవరికీ తమకు పాఠాలు బోధించిన వాళ్లతో కలిసి పనిచేసే అవకాశం రాలేదు. అదొక్కటే కాస్త అసంతృప్తి.. తమ విద్యార్థులకైనా ఆ అవకాశం రావాలని కోరుకుంటున్నారు. ఏటా కళాశాలకు అవసరమైన ఏదో ఒక వస్తువును కొనుగోలుచేస్తూ పూర్వ విద్యార్థులుగా తమ అభిమానాన్నీ చాటుకుంటున్నారు.

**– టి.రమేశ్**, కరీంనగర్

Date : 05/09/2022 EditionName : TELANGANA PageNo : 10

.

ఈనాడు
epaper.eenadu.net

# పూర్వ విద్యార్థినులు.. సహాయ ఆచార్యులు

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 14 మంది సేవలు



సహాయ అధ్యాపకులుగా పని చేస్తున్న పూర్వ విద్యార్థినులు

**కరీంనగర్ (గణేశ్‌నగర్), న్యూస్‌టుడే**

**చదివిన కళాశాలలోనే ఉద్యోగం చేస్తే. క్లాసులు విన్న చోట బోధిస్తే, నేర్చుకున్న ప్రయోగం నేటి తరానికి వివరిస్తే. జీవితానికి మార్గం చూపిన చోట విద్యార్థులను తీర్చిదిద్దితే....ఆ అవకాశం రావడం నిజంగా అద్భుతం. పూర్వ విద్యార్థులు నేటి అధ్యాపకులవడం విశేషమే. ఎక్కడో ఓచోట ఒకరిద్దరు ఉండటం సహజమే కానీ కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రస్తుతం అధ్యాపకులుగా పని చేస్తున్న వారిలో 14మంది పూర్వ విద్యార్థులే. నాటి తరం.. నేటి తరానికి మార్గదర్శకులుగా తీర్చిదిద్దుతున్న తీరుపై వారి మాటల్లోనే..**

### నాటి ప్రోత్సాహ ఫలితం

**- నేదునూరి సంగీత, సహాయ ఆచార్యులు, జంతుశాస్త్రం**



చదివిన కళాశాలలో బోధించడం గర్వంగా ఉంది. ఊహించని పరిణామం. మా గురువులు ఇచ్చిన ప్రోత్సాహం, ఉత్తమ బోధన ఫలితమే నేటి గౌరవం. చదువులోనే కాకుండా విద్యార్థి సంఘం నాయకురాలిగా పని చేయడం నాలో ఆత్మస్థైర్యం నింపాయి. 1987-90 మధ్య కాలంలో బీఎస్సీ చదివా. మాకు ఎంతో నేర్పుగా ఓర్పుగా అప్పటి అధ్యాపకులు పాఠాలు చెప్పడంతోనే బోధన వృత్తిలోకి రావాలనే ఆకాంక్ష ఏర్పడింది. ఇప్పుడు నా విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలనేది ఆశయంతో పని చేస్తున్నాను.

### అరుదైన అదృష్టం

**- ఆర్.సునీత, సహాయ ఆచార్యులు, వృక్షశాస్త్రం**



చదివిన కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేయడం అరుదైన అదృష్టం. అనుభవజ్ఞులైన అధ్యాపకులు మాకు దొరకడంతో మంచి విద్య వ్యక్తిత్వం లభించాయి. వాటిని వారసత్వంగా విద్యార్థులకు అందివ్వాలనే లక్ష్యం బలంగా ఉంది. 1997-2000 విద్యా సంవత్సరంలో ప్రయోగశాలలు, గ్రంథాలయం, ఆట స్థలం ఇలా ప్రతి ఒక్కటి సద్వినియోగం చేసుకున్నాం. నేటి విద్యార్థులకు ఇదే విషయం చెబుతూ ఉన్నత లక్ష్యం దిశగా ప్రయత్నించాలని ప్రోత్సహిస్తున్నాం.

### గురువు కుర్చీలో నేను

**- డి.సుజాత, సహాయ ఆచార్యులు వృక్షశాస్త్రం**



నాకు స్ఫూర్తి శకుంతల మేడం. ప్రయోగశాలలో ఎన్నో విషయాలను బోధించారు. ఆమె కుర్చీలో ఇప్పుడు నేను కూర్చుంటున్నాను. ఇది చెప్పడానికి ఎంతో గర్వంగా ఉంది. ఎన్ఎస్ఎస్ పీవోగా వాలంటీర్లలో సామాజిక బాధ్యతను పెంచుతున్నాం. విద్యార్థి దశలో నాటిన మొక్కలు ఇప్పుడు వృక్షాలు. వాటికింద సేద తీరడం అనిర్వచనీయ అనుభూతి. అందుకే మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ.

### విద్యతో పాటు విలువలు వ్యక్తిత్వం

**- ఎం.శకుంతల, సహాయ ఆచార్యులు, అర్థశాస్త్రం**



1993-97లో డిగ్రీ చదివా. అప్పటి అధ్యాపకులు విద్యతో పాటు విలువలు నేర్పారు. అది ఉత్తమ వ్యక్తిత్వానికి పునాది. అదే మంచి జీవితాన్నిచ్చింది. 2018 నుంచి ఇక్కడ బోధిస్తున్నా. పాఠాలు చెప్పడంతో పాటు అర్థశాస్త్ర విభాగాధిపతిగా, ఎన్ఎస్ఎస్ పీవోగా, ఎంటర్‌ప్రెన్యూయర్‌షిప్ డెవలప్‌మెంటు సెల్ సభ్యులుగా పని చేస్తున్నా. ప్రత్యేక విభాగం ద్వారా విద్యార్థులకు విద్యతో పాటు మరిన్ని సేవలు చేయాలనే ప్రయత్నం కొనసాగుతోంది. విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలని ప్రత్యేక కార్యక్రమాలతో వారిలో నైపుణ్యం పెంపొందించే ప్రయత్నం చేస్తున్నాం.

### ఇక్కడ పని చేయడం గర్వంగా ఉంది

**- ఆర్.జ్యోతిర్మయి, సహాయ ఆచార్యులు వృక్షశాస్త్రం**



ప్రస్తుత వృక్షశాస్త్రం బోధిస్తున్న మేమంతా పూర్వ విద్యార్థులమే. ఇక్కడ చదివి ఇక్కడ ఉద్యోగం చేయడం ఒక అనుభూతి అయితే, మా డిపార్ట్‌మెంట్ మొత్తం ఇదే కళాశాల కావడం మరొక ప్రత్యేకత. 1998-92 మధ్య కాలంలో డిగ్రీ చదివా. అప్పటి మా అధ్యాపకుల బోధన, వారిచ్చిన స్ఫూర్తి ఎంతో విలువైనది. ప్రస్తుతం మా విద్యార్థులకు అలాంటి క్రమశిక్షణ, విద్య అందివ్వడమే లక్ష్యంగా పని చేస్తున్నా. ఎన్ఎస్ఎస్ వాలంటీరుగా అప్పుడు ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొనడంతో సామాజిక బాధ్యత తెలిసింది. ప్రస్తుతం బోధనతో పాటు అదనంగా హెల్త్ క్లబ్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహించడం ఆనందంగా ఉంది.



.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట అభివాదం చేస్తున్న పూర్వ విద్యార్థులు


**కరీంనగర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే:** కరీంనగర్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 1980 నుంచి 2018 సంవత్సరం వరకు చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కళాశాల ఆవరణలో ఉల్లాసంగా.. ఉత్సాహంగా జరుపుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఆడుతూ.. పాడుతూ ఆనందంగా గడిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. లక్ష్మీ, పూర్వ విద్యార్థుల కోఆర్డినేటర్ సంగీతారాణికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సీహెచ్. శోభారాణి, సంగీతారాణి, రజనీదేవి, స్వప్న, జ్యోతి రాయి, సుజాత, రాజియా తదితరులు పాల్గొన్నారు.

CS Scanned with CamScanner

**కరీంనగర్ సాంస్కృతికం:** వాణినికేతన్‌లో 1982-83 విద్యా సంవత్సరంలో పూర్వవిద్యార్థులు ఆదివారం నగరంలోని శ్వేత హోటల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 40 సంవత్సరాల తర్వాత కలిసిన వీరు 23 మంది గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు నందెల్లి మహిపాల్, ఎస్వీ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ రిజిస్ట్రార్ వై. కిషోర్, సాఫ్‌వేర్ నిపుణులు డి. మురళీకృష్ణ, వాణిజ్య పన్నుల అధికారి ఎం. జగన్‌మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయుడు, గాయకుడు కాసు మహేందర్‌రాజు, ప్రముఖ వ్యాపార వేత్త జానీ శ్రీనివాస్, ప్రియమిల్క్ అధినేత నామ రామ్మోహన్‌రావు, వాగేశ్వరి, నిగమ విద్యాసంస్థల అధినేత బి.వి.ఆర్. గోపాల్‌రెడ్డి, ఏసీపీ మధుసూదన్, ఎంపీడీవో ఆర్. వేణుగోపాల్‌రావు, రియల్టర్ పరమేశ్వర్‌రెడ్డి, వాణినికేతన్ డైరెక్టర్ సి. హెచ్. రాధిక, ప్రమోద, మంగ, వాణి శ్రీదేవి, సుజాత పాల్గొన్నారు.

.

# Alumni Association in Media




https://www.youtube.com/watch?v=wWuI9svpC0w